# సుబ్బారావు లేచిపోయాడు!

జి. శ్రీకృష్ణరాజారావు

మోడల్స్: మహేంద్ర, రాజేశ్వరి ఫొటో- బి. పి. రెడ్డి)

సుబ్బారావు లేచిపోయాడు.

ఈ వార్త విన్న తరువాత ఎవ్వరూ భోరు భోరుమంటూ ఏడుస్తూ కూర్చో లేదు. ఎవరి పనుల్లో వాళ్ళు మునిగి తేలుతున్నారు.

"వెళ్ళి పోయేవాడివి నన్ను కూడా తీసుకు పోకుండా ఈ నరకం లాంటి ఇంట్లో ఎందుకు ఉంచావురా నాయనా" అంటూ బయటకుఏడిస్తే ఎక్కడ భర్త కేకలు పెడతాడో అని గుడ్ల నీరు గుడ్లకుక్కుకుంటూ వంటింట్లో కాఫీ పెడుతూ కూర్చొంది సావిత్రమ్మ.

"వీడు నే చేసిన పనికే తల ఎత్తుకుని తిరగ లేక వెళ్ళిపోయి ఉంటాడు" అనుకున్నాడు సుందరయ్య ఏమాత్రం కంగారుగాని, తొట్రుపాటుగాని లేకుండా తాపీగా నులక మంచం మీద కూర్చొని చుట్టకాల్చుకుంటూ.

"హమ్మయ్య పీడా విరగడయ్యింది, ఏ పని చేస్తున్నా వెనుక కేకలు పెడుతూ ఉండేవాడు, ఇక నన్ను ఆపేదెవరు" అనుకుంటూ చొక్కా కాలర్‌ని పైకి లేపుకొని, హిప్పి జుట్టును దువ్వ కుంటూ బజారు వెళ్ళటానికి ప్రయాణం అవుతున్నాడు ఆనంద్.

"అబ్బా తమ్ముడు వెళ్ళిపోవటం వల్ల పెళ్ళి కాస్తా చక్కగా తప్పిపోయింది లేకపోతే ఆ జిడ్డు మొహంగాడ్ని పెళ్ళి చేసుకొని చచ్చేదాన్ని." గోడమీద అతికించి ఉన్న ధర్మేంద్ర బొమ్మను ముద్దుపెట్టుకుంటూ అనుకుంది సీత.

అన్నయ్య వెళ్ళిపోయినందుకు ఏ మాత్రం అభిప్రాయాలు లేక స్కూల్‌కు వెళ్ళటానికి తయారౌతున్నారు శ్యామల, బుజ్జి.

ఆ ఇంట్లో సుబ్బారావు వెళ్ళిపోయినందుకు ఎంతో బాధపడుతూ రేపటిరోజు గురించి ఆలోచించే పసి హృదయం బాబు. నిండా ఆరేళ్ళు లేకపోయినా వాడికి ఎన్నో ఆలోచనలు. "అన్నయ్య వెళ్ళిపోయాడు మరి ఇంట్లో ఎలా గడుస్తుంది? నాన్నేమో పేకాట ఆడుతూ, తాగుతూ, సంపాదించేది లేకపోగా ఇంట్లోఉన్న ఇత్తడి సామాన్లు తీసుకెళ్ళి అమ్ముకొంటూ ఉంటాడు. ఆనంద్ అన్నయ్య ఉన్నాడంటే హిప్పి క్రాపు దువ్వుకుంటూ జులాయిగా తిరుగుతూ ఉంటాడు. సీత అక్కయ్య ధర్మేంద్రని, నాగేశ్వరరావుని ముద్దులు పెట్టుకుంటూ గడిపేస్తుంది. శ్యామల, బుజ్జి పాపం ఇంకా చదువుకొంటున్నారు. పోనీ తను పని చేద్దాం అంటే తనకి పని ఎవరిస్తారు?" ఇవి ఆ పసివాని ఆలోచనలు.

అదొక విచిత్రమైన ఇల్లు....
ఏ తుఫానో వస్తే కొట్టుకు పోయేంత జీర్ణావ ...్లో ఉన్న ఇల్లది. ఇల్లుకొస్త పెద్దదే అయినా ...టింట్లో ఉండవలసిన సామాన్లు గదిలో, ...లో ఉండవలసిన సామాన్లు వరండాలో, ...ల్లో ఓమూల ఉండవలసిన సామాన్లు ...టింట్లో, ఇలా ఇల్లంతా చిందరవందరగా ...డటం వల్ల మనకు చాలా ఇరుగ్గా కనిపి...ంది. ఆ ఇంట్లో ఉన్నవాళ్ళల్లో చాలామంది ...ృదయాలు కూడా ఇరుగ్గానే ఉంటాయి.

"మరణించిన గతాన్ని, ఇంకాపుట్టుకలేని భవి...ష్యత్తును గురించి ఆలోచించక, చేతిలో ఉన్న ...వర్తమానాన్ని హాయిగా, తీయగా అనుభవించు" ...నే ఉమర్‌ఖయ్యాం విధానాన్ని పట్టుకొని ...వేలాడే వాడే ఆ ఇంటి పెద్ద సుందరయ్య.

ఒట్టి మొండి మనిషి. డబ్బు సంపాదించటం ...లాగో తెలియదు. పాపం ఇలాంటివాళ్ళు తమ ...ంశంలో ఉంటారనే కాబోలు ఆయన తాత ...ముత్తాతలు బోల్డు సంపాదించి ఇచ్చారు. పోనీ ...న్నదాన్ని నిలుపుకొనే తెలివితేటలు కూడా ...వు. రోజూ త్రాగుతాడు. రోజూ పేకాట ఆడు...తాడు....త్రాగి....త్రాగి....ఆడి.... ఆడి.... ఉన్న...ంతా పరులపాలు చేసి నెత్తిన గుడ్డ వేసుకొని ...కూర్చొన్నాడు. ఇక మిగిలిన ఆస్థి ఆకూలిపోయే ...కొంపే. అదికూడా అమ్ముకొని ఏచెట్టు క్రిందో ...కాపురం పెట్టేవాడే గాని, ఆయన పెద్దలు ఆ ...అవకాశం ఇవ్వకుండా తరాలుగా ఆ కొంప ...అలాగే ఉండాలని రాసిపెట్టి పోయారు. ...అందుకే పూటుగా త్రాగి వచ్చినప్పుడు తాత ...ముత్తాతల్ని బూతులు తిడుతూ ఉంటాడు.

ఇక సుందరయ్యగారి భార్య సావిత్రమ్మ పూర్వకాలపు మనిషి. ఆవిడ దెప్పుడూ ...యాంత్రికమైన జీవితమే. ఆడదంటే వంట ఇంటి ...కుందేలని ఆవిడ నమ్మిక. ఆడది దేశాన్ని ఏలు...తుందమ్మా అంటే, అందుకు ఆడజాతిని అభినందించకపోగా కలికాలం నాయినా కలికాలం అంటుంది.

ఆ ఇంటికి ప్రథమ సంతానం సీత. సినిమాల పిచ్చిది. తను హేమమాలిని లాగాను, జయప్రద లాగాను ఉన్నాననుకొంటుంది. తనకు రాబోయే భర్త ధర్మేంద్రలాగాను, నాగేశ్వరరావులాగాను ఉండాలను కుంటుంది. వయస్సు ముప్పయి అయినా ఇంకా పెళ్ళికాలేదు. తెచ్చిన ప్రతి సంబంధాన్ని, వాడికి మూతి వంకరంట్నుంది, వీడికి పళ్ళు ఎత్తుగా ఉన్నాయంటుంది, వాడు గూనిగా నడుస్తున్నాడంటుంది వీడికి పిలక ఉంది అంటుంది. ఇలా రకరకాల వంకలుపెట్టి తన కలల్లోని రాజకుమారుడి కొఱకు ఎదురు చూస్తు తియ్యగా గడిచి పోవలసిన కాలంలో నిస్సారంగా బ్రతుకుతూ తండ్రి రూపాయిపెట్టి తెచ్చే జాలీఫేస్‌పౌడరుని రోజుకు పదిసార్లు పట్టిస్తూ అరవై పైసలు చేతిలోకి రాగానే తుర్రుమని సినిమాకు పరిగెత్తే వెర్రిది.

ఇక ఆనంద్ ఆ ఇంటికి మూడో సంతానం. అచ్చు తండ్రిపోలిక. ఒక్క త్రాగుడు అలవాటు లేదుగాని, మిగతా ఉండవలసిన అవలక్షణా లన్నీ ఉన్నాయి. అప్పుడప్పుడూ ఎవ్వరూ చూడకుండా ఇత్తడి సామాన్లు ఎత్తుకుపోయి అమ్ముకొని జల్సాగా తిరుగుతుంటాడు.

"అయ్యో ఇత్తడిచెంబుఏదిరా"అని తల్లిఅంటే-

"నాన్న తీసుకెళ్ళి అమ్ముకొని ఉంటాడు" అంటాడు.

ఆ సమయానికి సుందరయ్యవచ్చి "నే ఇత్తడి తపేళా తీసుకు వెళ్ళానుగాని, చెంబు తీసుకెళ్ళ లేదని" కోపంగా అంటే-

"ఆ త్రాగుడు మైకంలో నువ్వు ఏం తీసుకు వెళ్ళేది తెలిస్తేగా" అంటూ దబాయించి మరీ బ్రతుకుతున్నాడు.

ఆనంద్ తరువాత వాళ్ళు శ్యామల, బుజ్జీ. ఇద్దరూ స్కూల్లో చదువుకొంటున్నారు. వాళ్ళకు ఎక్కువగా చదువు ధ్యాసేగాని ఇంట్లో పరిస్థితు లేవీ అక్కర్లేదు. చివరివాడు బాబు ఇంకా బడికి వెళ్ళక పోయినా మంచి తెలివితేటలు కలవాడు. అందుకే ఈ రోజు ఎలా? అనేదాని కన్నా, రేపటి రోజు ఎలా? అని ప్రశ్నించుకొంటాడు.

అటు సీతకన్నా చిన్నవాడు, ఆనంద్ కన్నా పెద్దవాడు సుబ్బారావు. సుబ్బారావు అమాయకుడు. పైగా ఒట్టి భోళామనిషి. అసలు ఏవిధంగా పరిశీలించినా అతను ఆ ఇంట్లో పుట్టతగినవాడు

**తను చదివిన ఎన్నో నవలల్లో, చూసిన ఎన్నో సినిమాల్లో హీరోకోసం హీరోయిన్, హీరోయిన్‌కోసం హీరో ఎన్నో సంవత్సరాలు నిరీక్షిస్తూ ఉంటారు! కానీ తనకు జరిగిందేమిటి? ఎవ్వరూ ఓ సంవత్సరం కూడా ఆగలేదు...**



కాదు. చెడు ఆలోచనలు లేవు. చెడు తిరుగుళ్ళు లేవు. చెడు అలవాట్లు లేవు. ఎప్పుడూ ఎక్కువగా తనకుటుంబం గురించే ఆలోచిస్తూ ఉంటాడు. తండ్రి సంపాదన లేక ఇంట్లో గడవటం కష్టంగా ఉంటే మగసంతానంలో పెద్దవాడు కాబట్టి ఇంటి బాధ్యత తనపై వేసుకొన్నాడు. మధ్యలోనే చదువు మానేసి కార్ల షెడ్‌లో మెకానిక్‌గా కొన్నాళ్ళు ట్రెయినింగ్ అయి, అక్కడే పని చేస్తున్నాడు. రోజల్లా కష్టపడి తెచ్చినసొమ్మును తనకంటూ ఏం ఉంచుకోకుండా, కుటుంబం కోసం ఖర్చుపెడుతూ ఉన్నా ఆ ఇంట్లో అతని కష్టానికి గుర్తింపులేదు.

గుండ్రటి ముఖం, పొడుగ్గా ఉండే నాసిక, నొక్కు నొక్కుల జుట్టు, ఎర్రగా బక్కపలచగా ఉండే అతన్ని మొదటి సారిగా ఎవరు చూసినా పర్వాలేదు అందగాడే అనుకుంటారు. ఆ అందాన్నిచూసే ఎదురింట్లో ఉండే అమృతవల్లి అతన్ని మూగగా ఆరాధించింది.

సుబ్బారావు వరండాలో కూర్చొన్నప్పుడల్లా అమృతవల్లి బయటకు వచ్చి నుంచునేది. తను అక్కడ నిలబడ్డానన్న విషయం సుబ్బారావుకి

లియాలని ఎవరినైనా పెద్దగా పలకరిస్తూ, వ్వతూ మన్మధ బాణాలు విసురుతూఉండేది.

ఆమె ప్రవర్తనని సుబ్బారావు కనిపెట్టేశాడు. ప్పటివరకూ పరీక్షగా చూడనివాడు నిశితంగా మెను పరిశీలించాడు.

కోలమొహం, విశాలమైనకళ్ళు, చిన్నముక్కు, ండపండ్లులాంటి ఎర్రటి పెదాలు, శంఖం ంటి మెడ, పిరుదుల క్రిందవరకు వ్రేలాడే లుజడ చూసి అమ్మాయి ఆకర్షణీయంగానే ందనుకున్నాడు. అప్పటినుంచి అమృతవల్లిని ాసినప్పుడల్లా చిన్నగా నవ్వేవాడు. ఆమె ్వేది. మానసికంగా ఒకరికొకరు చాలా దగ్గ ా వచ్చారు.

ఓ రోజు ఎవ్వరూ లేకుండా చూసి

"సినిమాకు వెళ్దాం వస్తావా?" అనడిగాడు.

"ఆ...." అంది

"ఏ సినిమాకు వెళ్దాం?"

"ప్రేమించిచూడు" అంది క్రిందిపెదవిని నిపంటితో అదిమిపట్టి చిన్నగా నవ్వుతూ.

నీ భావం నాకు అర్ధమయ్యిందన్నట్లుగా ాశాడు సుబ్బారావు.

అమృతవల్లి చురుగ్గా అతని కళ్ళలోకిచూస్తూ-

"అదే ప్రేమించిచూడు సినిమాకు వెళ్దాం" అంది.

"దానికివద్దు"

"మరి దేనికి వెళదాం?"

"బాబీకి"

"అబ్బా ఇదివరకు వచ్చినప్పుడు చూశాను" చిన్నగా గునుస్తూ అంది అమృతవల్లి.

"ఫరవాలేదు దానికే వెళదాం. జనం తక్కువగా ఉంటారు" అన్నాడు చిన్నగా.

"సరే"

"నీవు సరాసరి హాలుదగ్గరకు వచ్చేయి. నేను నాపని అయిపోగానే అక్కడకు వస్తాను" అని చెప్పి వెళ్ళిపోయాడు సుబ్బారావు.

అబ్బా ప్రవరాఖ్యుడనుకున్నాగాని మంచి రసికుడే అనుకుంది అమృతవల్లి....

అప్పటికి రెండోసారి రావటంవల్ల హాలు దగ్గర పెద్దగా జనంలేరు. అయినా సుబ్బారావు కాళ్ళు వణుకుతూ ఉన్నాయి. ఎవరన్నా చూస్తారేమో అని నలుమూలలా చూసి బుకింగ్ దగ్గర కెళ్ళి గబగబా రెండు రిజర్వుడు టికెట్లు కొనేసి

ఇవతలకు వచ్చి అమృతవలి కోసం ఎదురు చూస్తూ నిలుచు...షు

ఫుల్‌గా మేకప్ అయి, హంసలా నడిచివస్తున్న అమృతవల్లిని చూసిగుటకలు మింగసాగాడు.

'అబ్బా. ఉదయంకన్నా ఎంత అందంగా ఉంది....ఇంత అందం ఈరోజు తనప్రక్కన కూర్చొని సినిమా చూస్తుంది' నిజంగా తనజన్మ ధన్యం అయిపోయినంతగా సంబరపడి పోయాడు.

"ఏమిటలా గుటకలుమింగుతున్నావు" అంది అమృతవల్లి వస్తూనే.

"ఏంలేదు.... ఏంలేదు" అంటూ తడబడ్డాడు.

"టిక్కెట్లు తీసుకొన్నావా ?"

"ఆ...."

"అయితే రా లోపలికి" అంది అమృతవల్లి హాల్లోకి దారితీస్తూ.

ఆమె వెంట నడిచాడు సుబ్బారావు. లోపల ఓ మూలగా కూర్చున్నారిద్దరూ. సినిమా మొద లయ్యింది.

మాటలు అర్థం కాకపోయినా బొమ్మల్ని చూస్తున్నట్లుగా చూస్తూ కూర్చున్నారు, ప్రేమ సన్నివేశాలు వచ్చినప్పుడు ఆవేశాన్ని ఆపుకో లేక మెల్లగా అమృతవల్లిమీద చేయి వేశాడు సుబ్బారావు. ఆమె ఏ అభ్యంతరం చెప్పకపో టంతో చిలిపి....చిలిపి పనులు చేశాడు. ఆ రోజు అతడు మబ్బుల్లో తేలిపోయాడు. ఎన్నడూలేని ఏదో తెలియని, తియ్యని అనుభూతి అతని మన స్సంతా నిండిపోయింది. ఆ రాత్రి అసలు నిద్రే పట్టలేదు.

* * *

అటు తరువాత అమృతవల్లితో కలిసి నాలు గైదు పాత సినిమాలు చూశాడు. ఓ రోజున హాల్లోంచి బయటకు వస్తుంటే హటాత్తుగా ఇద్దర్నీ సుందరయ్య చూశాడు.

తండ్రిని చూసి నెత్తిమీద పిడుగులు పడి నంతగా ఫీల్ అయ్యాడు సు...రావు. ఏం మాట్లాడకుండా ఇంటికి వచ్చేశాడు.

సుబ్బారావు వచ్చిన చాలా సేపటికి సుంద రయ్య ఫుల్‌గా త్రాగి తూలుకుంటూ వస్తూనే

"ఏరా వెధవ నా కొ డ క .... అన్నం.... తింటున్నావా.... గడ్డి తిం....టున్నావా.... నీ కన్నా పెద్దది, పెళ్ళికావలసిన పిల్ల ఇంట్లో ఎదిగి కూర్చొంటే నువ్వు.... దేనితోనో సినిమాలకు షికార్లకి పోతావా.... దొంగ.... నా కొడక...." అంటూ నోటికి వచ్చిన బూతులన్నీ తిట్టి, పెద్ద కర్ర ఒకటి తీసుకొచ్చి వరండాలో పడుకొన్న సుబ్బారావుని లేపి మరీ ఇష్టం వచ్చినట్లుగా బాదేశాడు.

ఎందుకు కొడుతున్నావని అడగకుండానే కుక్కినపేనులా దెబ్బలన్నీ తిని ఓ మూల ఏడుస్తూ పడుకొన్నాడు సుబ్బారావు.

"అదేమిటండీ చెట్టంత ఎదిగిన బిడ్డను పట్టు కొని బాదుతారా? ఈ రోజున రెండు పూటలా ఇంత తిండి తింటున్నామంటే అది వాడివల్లే కదండి ..." చిన్నగా ఏడుస్తూ తల్లి అడుగుతున్న మాటలు గదిలోంచి వినిపిస్తున్నాయి. తండ్రి ఏం సమాధానం చెపుతాడో అని చెవులు రిక్కించి మరీ విన్నాడు.

"వాణ్ణి వెనక వేసుకొని వచ్చావంటే, నిన్ను వాణ్ణి బయటకు గెంటివేస్తాను జాగ్రత్త" అంటూ అరుస్తున్నాడు తండ్రి. అటు తరువాత ఏం మాట్లాడుకుంది తెలియక అలాగేనిద్రపోయాడు.

ఆ తెల్లారినుంచి అమృతవల్లిని పలకరించటం, చూడటం మానేశాడు.

వట్టి పిరికివాడు అనుకొని వూరుకొంది అమృతవల్లి.......

రెండేళ్ళు అలా అలా గడిచిపోయాయి. ఇప్పుడు మానసికంగా సుబ్బారావు కొంత ఎదిగాడు. తన చుట్టూ ఉన్న పరిస్థితులను అవగాహన చేసుకొంటున్నాడు. అంతులేనికథ సినిమా చూసింతరువాత సరితలాగ తను ఇంట్లోవాళ్ళకోసం కష్టపడు తున్నాడు కాబట్టి తనకో ప్రత్యేకమైన గది ఉండాలను కున్నాడు. అందుకే వరండా ప్రక్కనే ఉన్న సామాన్ల కొట్లోని చెత్తా, చెదారం అంతా తీసేసి శుభ్రం చేసుకొన్నాడు.

సరితలా ఓ పెద్ద పట్టిమంచం, ఓ ఫ్యాను, నాలుగు కుర్చీలు, గుమ్మాలకు, కిటికీలకు కర్టెన్లు అమర్చుకోలేక పోయినా ఆ గదిలో తనకంటూ ఓ కుక్కి మంచం, చిరిగిన దుప్పటి ఓ దిండు అమర్చుకున్నాడు. మంచినీళ్ళకోసం ఓ చిన్న కూజా, ఓ సిల్వర్ గ్లాసు కొనుక్కు న్నాడు. మంచి కాటన్ బట్టలు కుట్టించుకొన్నాడు. పని ఉన్నప్పుడు పనిలోకి వెళ్ళటం, పని అయి పోగానే ఇంటికివచ్చి స్నానంచేసి తల్లి పెట్టింది తిని, తనరూమ్‌లో ఏ పుస్తకమో చదువుకొంటూ పడుకోవటం అతని దినచర్య అయిపోయింది.

ఈరెండు సంవత్సరాలలోనూ అమృతవల్లి తరువాత, దుర్గ, జ్యోతి పరిచయం అయ్యారు. అమృతవల్లితో సినిమాలకు వెళ్ళినట్లుగా వాళ్ళతో వెళ్ళకుండా, తండ్రికి తెలియకుండా చాలా జాగ్రత్తలు తీసుకొన్నాడు ఈసారి.

"మా అక్కయ్య పెళ్ళి అయిపోగానే నిన్ను పెళ్ళి చేసుకుంటా"నని దుర్గతోను. జ్యోతితోను చెప్పాడు.

కానీ ఎవ్వరూ అతని కోసం ఆగకుండానే పెళ్ళిళ్ళు చేసేసుకున్నారు. ఖాళీగా రూమ్‌లో పడుకొన్నప్పుడు విపరీతంగా ఆలోచించేవాడు.

తను చదివిన ఎన్నో నవలల్లో, చూసిన ఎన్నో సినిమాల్లో హీరో కోసం హీరోయిన్, హీరోయిన్ కోసం హీరో ఎన్నో సంవత్సరాలు నిరీక్షిస్తూ ఉంటారు! కానీ తనకు జరిగిందేమిటి? ఎవ్వరూ పట్టుమని ఓ సంవత్సరం కూడా ఆగ కుండా పెళ్ళిళ్ళు చేసేసుకున్నారు. అప్పుడు అనిపించింది నవలల్లోని, సినిమాల్లోని సంఘట నలు నిజ జీవితాల్లో జరగవని.




మారాడా ?

"ఏమండీ మీ హోటల్లో వంటవాడ్ని మార్చారా ?" అడిగాడు భీమారావు మేనేజర్ని.

"మీకెలా తెలిసింది ? పదార్థాలు బావున్నాయా ?" తిరిగి ప్రశ్నించాడు హోటల్ మేనేజర్.

"ఇదివరకు అన్నంలో తెల్ల వెంట్రు కలు వచ్చేవి; ఇప్పుడు నల్లవి వస్తున్నాయి లెండి" అనేసి వెళ్ళిపోయాడు భీమారావు.

—ఎ.సి. పుల్లారెడ్డి (వంగనూరు.)





భీమా

"ఏమేవ్! నాకేదయినా ప్రమాదం సంభవిస్తే పాతికవేలు వచ్చేలా ఇప్పుడే భీమా చేసి వచ్చా!" అన్నాడు భీమారావు ధీమాగా.

"మీ పిచ్చిగాని అసలు మనకంత అదృష్టం పట్టాలి కదటండీ" అంది హనుమాయమ్మ నీరసంగా.

-టి. ఉదయభాస్కర్ (గుంటూరు)

తన పెళ్ళి కావాలంటే ముందు అక్కయ్య పెళ్ళి కావాలి కాబట్టి, అక్కయ్య పెళ్ళికోసం బ్యాంకులో డబ్బు దాయటం మొదలు పెట్టాడు. తన ఖర్చులు చాలా వరకు తగ్గించుకొని, ఓవర్ టైములు కూడా పనిచేసి డబ్బు దాస్తున్నాడు. రోజులు నిస్సారంగా గడిచిపోతున్న సమయంలో నవనీతం పరిచయం అయ్యింది.

నవనీతానికి ఒక్క సవతి తల్లి తప్ప నా అనే వాళ్ళు ఎవ్వరూ లేరు. నవనీతానికి చిన్నతనంలోనే పెళ్లి జరగటం, కొద్ది సంవత్సరాలలోనే వాడు చచ్చిపోవటం, నవనీతం విధవగా మిగిలిపోవటం జరిగిపోయింది. అందుకే బ్రతుకు తెరువు కోసం ఈ వూరు వచ్చారు.

సుబ్బారావు వాళ్లింటికి నాలుగిళ్ళ అవతలే నవనీతం ఇల్లు. సుబ్బారావు పనిచేసే దగ్గరలోనే ఓ ఎంబ్రాయిడరీ షాపులో ఆమె పని చేస్తోంది. ఒకేటైముకి ఇద్దరూ పనులకు వెళ్ళటం వల్ల క్రమంగా పరిచయం బలపడింది. నవనీతంలాంటి మనసుగల ఆమెను ఓ పవిత్రమూర్తిగానే భావించాడు సుబ్బారావు. ఖాళీగా ఉన్నప్పుడు. పార్కులో కూర్చొని ఒకళ్ళ కష్టాలు ఒకళ్ళు చెప్పుకొనేవారు. ఒకరినొకరు ఓదార్చుకొనేవారు.

సుబ్బారావు ఇంట్లోని పరిస్థితులన్ని గమనించింది నవనీతం. అంత పెద్ద కుటుంబాన్ని పోషించటం కోసం అతడు ఒక్కడే కష్టపడటం చూడలేక-

"ఇంతమందికోసం నువ్వు కష్టపడుతున్నావు, మీవాళ్ళకి నువ్వంటే అభిమానం, ప్రేమా ఉన్నాయా" అనడిగింది ఓ రోజు.

"ఓ.... నేనంటే మావాళ్ళకి చాలా ఇష్టం" అని చెప్పాడు అమాయకంగా.

"అది నువ్వంటే ఇష్టం కాదు....నువ్వు తెచ్చే డబ్బంటే ఇష్టం"

"నిజంగానా! నీకెలా తెలుసు" అనడిగాడు.

"మీ ఇంట్లో వాళ్ళందరిని గమనించాను కదా! కావాలంటే ఓ నాలుగు రోజులు పని మానేసి ఇంట్లో ఉండి చూడు నీకే అర్థం అవుతుంది" అంది నవనీతం.

"అలాగే" అన్నాడు....

ఆ తెల్లారినుంచే వంట్లో బాగో లేదంటూ ముసుగు పెట్టుకొని పడుకొన్నాడు. సావిత్రమ్మ గబగబా మిరియాల కషాయం కాచి తీసుకొచ్చి అతడిచేత బలవంతంగా తాగించింది. రెండు రోజులు మామూలుగా గడిచిపోయినా మూడో రోజు నుంచి ప్రారంభమయ్యింది అసలు కథ.

"నీ కొడుక్కి ఇంకా రోగం తగ్గలేదేమిటి" అంటూ తండ్రి తనకు వినిపించేలా అడుగుతున్నాడు.

"లేదు...." అమ్మే సమాధానం చెప్పింది.

"అయనకేం మహారాజు ఇంకో నాలుగు రోజులు దర్జాగా పడుకోమను తిండికి మాడి చచ్చేదిమేమేగా" అంటూ అరుస్తూ వెళ్ళిపోయాడు సుందరయ్య.

ఆ మధ్యాన్నం ఆనంద్, సుబ్బారావు రూమ్‌లో కొచ్చి "పనికి ఎప్పుడు వెళతావు" అని అడిగాడు.

సుబ్బారావుకి వళ్ళుమండిపోయి "నీకెందుకు" ...అన్నాడు.

"ఎందుకేమిటి ఇంట్లో డబ్బులు లేవు. రేపటి నుంచి పనిలోకి వెళ్ళకపోయావో ఏం చేస్తానో చూడు" అంటూ బెదిరించి మరీ వెళ్ళిపోయాడు ఆనంద్.

ఆ రాత్రి బాబు కూడా "అన్నయ్యా! పనిలోకి ఎప్పుడు వెళతావు" అని అడిగేసరికి సుబ్బారావుకి చిర్రెత్తుకొచ్చి "ఛీ.ఛీ నీకు కూడా లోకువ అయ్యానేమిటిరా" అన్నాడు.

"అది కాదన్నయ్యా! నువ్వు పనిలోకి వెళ్ళటం లేదని అమ్మ అన్నంవండటం మానేసింది. అమ్మ దగ్గర డబ్బులులేవట. అందుకని అడిగా" అంటూ బాబు ఏడుస్తూ చెప్పేసరికి సుబ్బారావు గుండె తరుక్కుపోయి బాబుని దగ్గరకు తీసుకొని తన గుండెలకు గాఢంగా హత్తుకొని—

"రేపటి నుంచి పనిలోకి వెళతాను బాబూ! ఎవరికోసం కాకపోయినా నీ కోసం....నీ కోసం వెళతాను" అన్నాడు....

తెల్లారి మామూలుగా లేచి పనిలోకి వెళ్ళిపోయాడు. ఆ రోజే నవనీతంతో "నువ్వు చెప్పింది చాలా కరెక్టు. ఆ ఇంట్లో నా కెంత స్థానం ఉందో బాగా అర్థం అయిందని చెప్పాడు.

* * *

సుబ్బారావు పెద్ద మేనమామ సీతకు ఆ వూళ్ళోనే ఒకసంబంధం తెచ్చాడు. ఆదివారం శలవురోజు కాబట్టి ఆ రోజే పెళ్ళిచూపులు ఏర్పాటు చేశారు.

సుబ్బారావు ఇంట్లోని సామాన్లు కాస్త నీట్‌గా సర్ది, ముందు గదిలో నాలుగు కుర్చీలు వేసి రెడీగా వుంచాడు.

"ఇప్పుడు దానికి పెళ్ళిచూపులు ఏర్పాటు చేస్తున్నావు దేవుడుమేలు చేస్తే, అన్నీ సెటిలయితే కట్నం అవి ఎక్కడి నుంచి తీసుకొస్తావు" అనడిగాడు సుందరయ్య కొడుకు ఆర్భాటం చూసి.


"అవన్నీ నే చూసుకొంటాను, పెళ్ళికుమార్తె తండ్రిగా మీరు మాట్లాడండి చాలు" అన్నాడు సుబ్బారావు.

మాటల్లోనే పెళ్ళివారువచ్చారు. పెళ్ళికొడుకు, అతని తండ్రి, తల్లీ, సుబ్బారావు పెదమేనమామ వచ్చారు. 'కుర్రాడు ఫరవాలేదు' అనుకున్నాడు సుబ్బారావు. కాఫీ ఫలహారాలు అయ్యాక సీతను తీసుకొచ్చి కూర్చోపెట్టారు.

"ఏం చదువుకున్నావమ్మా" అనడిగింది పెళ్ళి కుమారుడి తల్లి.

"ఎనిమిదో తరగతి చదువుతూ మానేశాను" మెల్లగా చెప్పింది సీత.

"వంటపని, ఇంటిపని తెలిసి ఉండాలిగాని,



చదువులు మనల్ని ఉద్ధరిస్తాయటండీ" అ
కూతురుని కన్న తల్లిగా సావిత్రమ్మ.

"అంతే ...అంతే...." అంది పెళ్ళికుమారు తల్లి.

"వయస్సు ఎంతండీ?" మళ్ళీ ఆమె అ గింది.

"ఎంతండీ మొన్న శ్రావణమాసానికి ఇర వెళ్ళి ఇరవై ఒకటి వచ్చింది."

"మా వాడికి మొన్ననే ఇరవై నాలు వచ్చాయి"

ఇద్దరి సంభాషణ వింటున్న సుబ్బారావ నవ్వాలో ఏడవాలో తెలియలేదు. పెళ్ళికొడుకి ముప్పయినాలుగేళ్ళు ఉంటాయని మేనమా ముందే చెప్పాడు. బిడ్డల వయస్సును పదేళ వెనక్కి నెట్టేస్తున్న ఇద్దరినీ చూసి 'ఆత్మవం నంటే ఇదే కాబోలు' అనుకున్నాడు.

అబ్బాయికి అమ్మాయి నచ్చింది ఇక అక్క అభిప్రాయం తెలుసుకొనేందుకు సీతను పక్క గదిలోకి తీసుకెళ్ళి అడిగాడు సుబ్బారావు.

"అబ్బాయి నచ్చాడా?" అంటూ

"బట్టతలలా ఉంది, ముక్కు మరీ పెద్దదిగ ఉంది...." ఇంకేదో చెపుతున్న సీతమాటలకి అడ్డు తగులుతూ—

"నేనడిగింది నచ్చాడా? అని" అన్నాడ వినుగా.

"మరే....మరే...."

"ఇంకేం మాట్లాడకు. నీకు ఇప్పుడు వయః ముప్పయిదాటిపోయింది. ఇంకా వంకలుపెడుత కూర్చొన్నావంటే నీకు ఈ జన్మలో పెళ్ళికాదు నీ వల్ల నాకు కూడా కాదు. బాగా ఆలోచించుకో ఏం మాట్లాడకుండా తలవంచుకొంది సీత.

ఇంత చెపుతున్నా ఇంకా సీత అర్ధం చేసుకి లేక పోయేసరికి చిన్న ఐడియా వచ్చింది.

"ఇదిగో సీతా! ఆ అబ్బాయిని పెళ్ళిచేసుకునా వంటే హైదరాబాద్ తీసుకెళ్ళి నాగేశ్వరరావుని బొంబాయి తీసుకెళ్ళి ధర్మేంద్రని చూపిస్తాడట. అతనికి నీకుమల్లే సినిమాల పిచ్చి బాగా ఉంది" అన్నాడు.

"నిజంగానా !" ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేస్తూ అడిగింది సీత.

"ఆఁ...."

"అయితే అతన్నే చేసుకుంటా" అందినంతో షంగా అప్పుడే నాగేశ్వరరావుని, ధర్మేంద్రని చూసేసినట్లుగా.

"హమ్మయ్య" అనుకున్నాడు....

వెయ్యిన్నూట పదహార్లుకట్నం, ఇంకాలాంఛ నాలవీ మామూలే! బాంకులో రెండు వేలు ఉంది. మరో ఐదు వందలు ప్రొప్రయిటర్ గారిని అడిగి తీసుకుంటే ఖర్చులకి సరిపోతుం దనుకున్నాడు. ముహూర్తాలుతొందరగానే పెట్టు కున్నారు....

పెళ్ళి మరో నాలుగు రోజులు ఉందనగా సుబ్బారావు తండ్రిని పిలిచి—


"ఇదిగో నాన్నా మొత్తం రెండు వేల ఐదు వందలు. సాయంత్రం మగపెళ్ళి వారింటికెళ్ళి కట్నం డబ్బు ఇచ్చేసి మిగతాది నీ వద్ద జాగ్ర త్తగా ఉంచి మనకు అయ్యే ఖర్చులు పెట్టు" అంటూ డబ్బు అంతా తండ్రి చేతిలో పెట్టాడు.

"అలాగే" అంటూ డబ్బును అందుకొన్నాడు సుందరయ్య.

ఇదంతా గమనించిన సావిత్రమ్మ కొడుకుని ఇంట్లోకి పిలిచి-

"ఆ డబ్బంతా ఆయన కెందుకిచ్చావు. నీ దగ్గరే ఉంచి వాడకపోయావా ఆయన అసలే మంచి మనిషి కూడాకాదు" అన్నది.

"ఇంటిపెద్ద! అన్నీ ఆయన చేతులమీదగానే జరిగితే బాగుంటుందని ఇచ్చానమ్మా. ఇలాంటి టైమ్‌లో కూడా నాన్న అజాగ్రత్తగా ఉంటాడా? ఆయనకు మాత్రం తెలియదూ ఏదైనా పొర పాటు జరిగితే కూతురు భవిష్యత్తు నాశనంఅయి పోతుందని" అన్నాడు సుబ్బారావు.





దేవదాసు?

అటెండెన్స్, వేశాక క్లాసంతా ఓసారి తేరిపార చూశారు మాస్టారు.

"ఈ మధ్య దేవదాసు రావడం లేదేమిటి?" అడిగారు.

"పాత దేవదాసా? కొత్త దేవదాసా సార్?" పరధ్యానంగా అడిగాడు సాంబు అనే విద్యార్థి.

-కె. రంగారావు (హైదరాబాద్)

"ఏమో ఇక నీ ఇష్టం" అంది నిర్లిప్తంగా చివరకు.

సుబ్బారావు ఆ రోజల్లా పనుల హడావిడిలో తిరుగుతూనే ఉన్నాడు. రాత్రి భోజనాల దగ్గర అడిగాడు "నాన్న ఇంకా ఇంటికి రాలేదేమి టమ్మా" అని.

"ఉదయం నువ్వు డబ్బు ఇచ్చిన దగ్గర నుంచి అసలు కనపడలేదురా. ఆనంద్ కూడా ఏమైపోయాడో" అంటున్న తల్లిమాటలు వినే సరికి-

సుబ్బారావుకి ఏదో తెలీని భయం గుండెల్లో గూడు కట్టుకుంది. 'ఈ డబ్బును వీళ్ళు నాశనం చేయరు కదా ?' అనుకొంటూ భోజనం అయి పోయిన తరువాత బట్టలు వేసుకొని తండ్రి కోసం, తమ్ముడి కోసం బయలు దేరాడు. ఊరంతా వెతికాడు. ఇద్దరూ ఎక్కడా కనపడ లేదు.


సుబ్బారావు తెల్లవార్లు నిద్రపోకుండా ఆలో చిస్తూ కూర్చున్నాడు. తెల్లారి యాంత్రికంగా పనులు మొదలుపెట్టాడు. ఎందుకైనా మంచి దని మగపెళ్ళి వారింటికి వెళ్లి పెళ్లికొడుకు తండ్రిని ఇవతలకు పిలిచి,

"నిన్న మా నాన్నగారు వచ్చి కట్నం డబ్బు ఇచ్చారా" అనడిగాడు.

"లేదే" అన్నాడు పెళ్ళికొడుకు తండ్రి.

సుబ్బారావు గుండెల్లో రాయిపడింది. వెంటనే తెప్పరించుకొని "అనుకున్న టైమ్‌కి డబ్బు అందలేదు. ఒకవేళ ఈవాళ, రేపట్లో వస్తే ఇచ్చేస్తాను లేకపోతే పెళ్లి అయిన తరువాత తప్పక ఇస్తాను దయచేసి పెళ్లిమాత్రం అవ కండి" అన్నాడు బ్రతిమిలాడుతున్న ధోరణిలో.

"ఇదేం కూరగాయల బేరం అనుకున్నావా? ఈ రోజు సాయంత్రం లోపల కట్నం డబ్బు తెచ్చి ఇస్తే సరి, లేకపోతే మీకు మా సంబంధా నికి రాం రాం...." అంటూ ఖచ్చితంగా చెప్పేసి వెళ్లిపోయాడు పెళ్లికొడుకు తండ్రి.



## డాక్టర్ !

అర్థరాత్రి సమయంలో డాక్టర్ వైకుంఠానికి ఫోనొచ్చింది.

"డాక్టరుగారూ ! మీరిచ్చిన మందుతో దగ్గు తగ్గింది. కాని శ్వాస తీసుకోవడం కష్టంగా వుంది."

"ఏం ఫర్వాలేదు. నేనిచ్చిన మందులు అలాగేవాడండి. తెల్లారేసరికి అది కూడా పూర్తిగా పోతుంది." ధైర్యం చెప్పాడు రోగికి వైకుంఠం.

—కె. చందర్‌రావు (సికింద్రాబాద్)

---

ఇక ఏం మాట్లాడలేక యింటికి వచ్చేశాడు, మధ్యాన్నం భోజనం కూడా చేయబుద్ధికాలేదు.

"జగమేమాయ.... బ్రతుకేమాయ" బయట నుంచి తండ్రి గొంతు వినపడేసరికి గదిలోంచి విసురుగా బయటకు వచ్చాడు.

సుందరయ్య రూపంచూడటానికే అసహ్యంగా ఉంది. వేసుకొన్న బట్టలు దుమ్ము కొట్టుకొని ఉన్నాయి. ఫుల్‌గా తాగి ఉన్నాడు.

సుబ్బారావు తండ్రి దగ్గరకు వచ్చి-

"నాన్నా ! నిన్న నీకు ఇచ్చిన డబ్బు ఏం చేశావు ?" సూటిగా తండ్రి కళ్ళల్లోకి చూస్తూ అడిగాడు.

"ఏం డబ్బు....?" ఏంతెలియనట్లుగా సుందరయ్య అనేసరికి సుబ్బారావుకి ఆవేశం, కోపం, ద్వేషం ఒక్కసారి కట్టలు త్రెంచుకొని వచ్చాయి. తండ్రి చొక్కాను రెండు చేతులతో పట్టుకొని ఊపేస్తూ—

"ఏడబ్బా ? నీకూతురి పెళ్ళికోసం ఇచ్చిన డబ్బు ! ఏం చేశావు ? ఆడబ్బు ఏం చేశావు ?" అంటూ గట్టిగా అరిచాడు.

"ఖర్చయి పోయింది.... పే....కాట....లో అంతాపోయింది. ఆడే ఆనంద్‌గాడు కొం....త పట్టుకుపోయాడు."

"ఛీ....ఛీ.... నువ్వు తండ్రివి కాదు. పరమ కిరాతకుడివి. నీలో చీమునెత్తురు ప్రవహించటం లేదు. నీకు సిగ్గు, అభిమానం ఏం లేవు. ఈ రోజు నువ్వు చేసిన పని వల్ల నీకూతురి పెళ్లి ఆగిపోయింది.... ఏం చస్తారో చావండి ధూ.... "అంటూ తండ్రి మొహం మీద కాండ్రించి ఉమ్మేసేసరికి—

"నా ముఖం మీద ఉమ్మేస్తావురా నా.... కొడ.... నిన్ను చంపేస్తాను" అంటూ ఎగురు కుంటూ, ఎగురుకుంటూ దబాలున క్రిందపడి పోయాడు సుందరయ్య.

చుట్టు ప్రక్కల వారంతా తమవైపేచూస్తుంటే సిగ్గుతో కుంచుకుపోయి ఇంట్లో ఉండలేక విసురుగా వచ్చేశాడు. ఆ సాయంత్రం వరకు పిచ్చి పిచ్చిగా ఎక్కడెక్కడోతిరిగి పార్కులో కొచ్చి ఓ మూలగా ఆలోచిస్తూ పడుకొన్నాడు.

"అబ్బా! నీకోసం వెతకలేక చచ్చాను. చివరకు ఇక్కడేఉంటావనుకున్నాను. అలాగేఉన్నావు!" అంటూ వచ్చి కూర్చొంది నవనీతం.

"నవనీతం! నే ఓడిపోయాను.... చిత్తుగా ఓడి పోయాను, సిగ్గుతో చచ్చిపోతున్నాను" అంటూ ఏడుస్తున్న సుబ్బారావుని చూసి-

"ఛీ....ఛీ.... అలా ఏడుస్తారేమిటి? ఇలాంటి సమయంలోనే గుండె నిబ్బరంతో వ్యవహరించాలి. నిన్ను చూస్తే జాలేస్తోంది సుబ్బారావు. నీకష్టాలన్నీ తీరిపోయాయి అనుకున్నానుగాని ఇలా జరుగుతుందని అనుకోలేదు. పోనీ ఓ పని చేస్తావా ?" అనడిగింది నవనీతం.

"ఏమిటి ?"

"మీ ఇంట్లోని వాళ్ళంతా బావిలోని కప్పల్లాంటి వాళ్ళు. అలాంటివాళ్ళ కోసం కష్టపడటం అనవసరం. అందుకే వీళ్ళందరికీ దూరంగా ఎక్కడికైనా వెళ్లిపో."

"మా వాళ్ళనందరినీ వదిలి వెళ్లిపోనా ?!"

"అవును. ఎన్నాళ్ళు ఇలా కష్టపడతావు. నీకు పెళ్ళి చేసుకోవాలనీ, నీకంటూ ఓ సంసారాన్ని ఏర్పాటు చేసుకోవాలనీ, పిల్లలకి తండ్రి కావాలనీ లేదూ ?"

"ఉంది."

"అలాంటప్పుడు వెళ్లిపోవటానికి మించిన సుఖం లేదు. నీ చేతిలో పని ఉంది, ఎక్కడికెళ్లినా నీకు పనిస్తారు. హాయిగా చీకుచింతాలేని జీవితం. ఈ రోజుల్లో మన సుఖం చూసుకొన్న తరువాతే మరొకరి సుఖం చూడటం. బాగా ఆలోచించుకో...."

"ఎన్నడూ ఈవూరు విడిచి వెళ్ళనివాడిని. నేఒక్కడినే ఎలా పోను ?" సుబ్బారావు అమాయకంగా అడుగుతుంటే—

"ఒక్కడివే ఎందుకు జంటగానేపో" అంది సూటిగా అతడి కళ్ళల్లోకి చూస్తూ.

"జంటగానా ? నాతో ఎవరొస్తారు ?"

"నేను."

"ను.... నువ్వా.... నవనీతం.... నువ్వు...."

"ఆఁ.... నేనే వస్తాను. కానీ నన్ను అపార్థం చేసుకోకూడదు."

"లేదు....లేదు.... నిన్నుఅపార్థం చేసుకోను" అంటూ నవనీతం చేయి అందుకొని లేచాడు సుబ్బారావు. నవనీతం లేచింది. ఇద్దరూ ఆ క్షణంలో ఈ ప్రపంచాన్నంతా జయించినట్లుగా అనుభూతి చెందారు.

ఆ రాత్రే సుబ్బారావు నవనీతంతో లేచిపోయాడు. ✻


సినిమాలనుండి మీ అభిమానులను ఎన్నుకొని
ఆకర్షణీయమైన బహుమతులను గెలుపొందండి !
ఎంట్రీ ఫీజులేదు

మొదటి బహుమతి :—

గడియారాలు, కెమేరాలు, టేప్‌రికార్డర్లు, రికార్డు ప్లేయర్లు లేదా జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్లలో ఏ ఒక్క బహుమతైనా. కన్సోలేషన్ బహుమతి :— తగ్గింపు ధరలకు అమెరికన్ డిజైన్ చీరెలు మరియు జపాన్ మోడల్ ట్రాన్సిస్టరు. పాఠకులు ఎక్కువ సంఖ్యలో దేనికైతే ప్రాముఖ్యత నిస్తారో అది ఉత్తమ ఎంట్రీగా పరిగణింపబడి మొదటి బహుమతి ఇవ్వబడును. ఇతర ఎంట్రీలకు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వబడును. ఇది అమ్మకాలను అభివృద్ధిచేసే పథకం. ప్రమోటర్ల నిర్ణయమే అంతిమమైనది మరియు చట్టపరమైనది.

ప్రాముఖ్యతనుబట్టి తెలుగు చిత్రాలనుండి దిగువ పేర్లను వ్రాయండి.

ఉత్తమ చిత్రం : ______________
(పేరు)

ఉత్తమ నటుడు : ______________ ______________
(పేరు) (చిత్రం పేరు)

ఉత్తమ నటి : ______________ ______________
(పేరు) (చిత్రం పేరు)

ఉత్తమ దర్శకుడు : ______________ ______________
(పేరు) (చిత్రం పేరు)

తెల్లకాగితాన్ని ఉపయోగించండి. ఎంట్రీలను 20 రోజులలోగా పంపండి. ఫలితాలు తెలిసిన వెంటనే విజేతలకు పోస్టేజి/ప్యాకింగ్ ఫీజులు చెల్లించవలసినదిగా తెలియజేయబడుతుంది. విజేతలకు పంపే ఉత్తరంలో పేర్కొన్న పద్ధతి ప్రకారం బహుమతులు పంపబడుతవి. ఒక కుటుంబం ఒక ఎంట్రీనే పంపాలి. మొదటగా స్వీకరింపబడిన ఎంట్రీకి రు 101/— నగదు బహుమతి ఇవ్వబడును.

**WEST INDIAN TRADERS (WAB)**
995/170, Kailash Nagar, Delhi-110031